17 వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 19 జనవరి 2024
పేజీలు : 10

## ఈ నెల 20,21న ఓటర్ నమోదుకు స్పెషల్ క్యాంపైన్ డే

▶▶ జనవరి1,2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువతి,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి ▶▶ జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి18):01 జనవరి, 2024 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న వారందరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20, 21 వ తేదీలలో (శనివారం, ఆదివారం) న స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జనవరి, 01 2024 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు అందరూ తప్పకుండ తమ పేర్లను ఓటురుగా నమోదు చేసుకోవాలన్నారు. మిగతా 3లో

# ట్రాన్స్ విచికా రిసార్ట్సకి అనుమతులేవి..?



ట్రాన్స్ విచికా రీసార్ట్ ప్రధాన గేటు

▶▶ పొలాల మధ్య రిసార్ట్ వెలువడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు

▶▶ వీకెండ్‌లో ఆ ప్రాంతమంతా డీజే సౌండ్‌లతో హల్‌చల్ చేస్తున్న నిర్వహకులు

▶▶ ఫారెస్టు పక్కనే వెలసిన రిసార్ట్‌తో వన్య ప్రాణులకు ముప్పు..!

▶▶ అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు




వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 17): వికారాబాద్ పట్టణా నికి సుమారు 7 కి. మీ దూరంలో నూతనంగా వెలసిన ట్రాన్స్ విచికా రీసార్ట్స్ నిర్వ హకులు అరకొర అనుమతులతో ఇష్టానుసారంగా తమ వ్యాపారం కొనసా గిస్తున్నారు. బూర్గుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ రీసార్ట్‌కు సరైన అనుమతులు లేవని తెలుస్తుంది. రీసార్ట్‌ను నడిపే నిర్వహకులు ప్రభుత్వ నియమనిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కాని వారు అవేవి పట్టనట్లుగా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. వీకెండ్ సమయాలలో డీజే సౌండ్స్‌తో ఆ ప్రాంతం అంతా మారుమ్రోగుతుంది. రీసార్ట్‌కు ఒక వైపు అనంతగిరి ఫారెస్టు, మరో వైపు రైతుల పొలాలు ఉన్నాయి. ఇలా ఉన్నప్పటికి రీసార్ట్ నిర్వహకులు ఎలాంటి నియమనిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంతో వన్య ప్రాణులు, చుట్టు ఉన్న రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.

### రీసార్ట్‌కు అనుమతులేవి..?

ట్రాన్స్ విచికా రీసార్ట్‌ను కొనసాగించే నిర్వహకులు ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్దంగా కొనసాగిస్తున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. వివిధ శాఖల నుండి అన్ని అనుమతులు పొందిన తరువాతే రీసార్ట్ యజమానులు పర్యటకుల నుండి బుక్కింగ్‌లను తీసుకోవాల్సి ఉండగా .. వారు మాత్రం అరకొర అనుమతులతో బుకింగ్స్, ఈవెంట్స్ యథేచ్ఛగా నడిపిస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. గ్రామీణ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉండగా రీసార్ట్సలో భారీ శబ్దాలతో డీజే సౌండ్, రకరకాల విద్యుత్ లైట్‌లతో ఆ ప్రాంతం అంతా వీకెండ్‌లలో మారుమ్రోగించడంతో స్థానికులకు, వన్య ప్రాణులకు ముప్పుగా మారిందని గ్రామీణ ప్రజలు మండిపడుతున్నారు. అన్నీ తానై చూసుకుంటున్న ఓ వ్యాపారి వికారాబాద్ పట్టణానికి చెందిన ఓ వ్యాపారి ఆ రీసార్ట్‌కు సంబందించి వ్యవహారమంతా తానే చూసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆ రీసార్ట్ నడిపేందుకు మున్సిపల్ నుండి, వివిధ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేనప్పటికీ... అతను మాత్రం అన్ని అనుమతులు తీసుకున్నామంటూ స్థానికులకు నమ్మబలికి వారిని తప్పుదోవ పట్టిస్తున్నాడని తెలుస్తుంది. అంతేకాకుండా లోకల్ లీడర్ల సహకారంతో ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు అతనిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా... రీసార్ట్‌కు అనుమతులు ఉన్నాయా అని అతన్ని ప్రశ్నించగా... తరువాత తీసుకుంటాం లే.. అని పొంతనలేని సమాదానం చెప్పడం గమనార్హం. అధికారులు స్పందించాలి సంబంధిత మున్సిపల్, ఫారెస్టు, పోలీస్ శాఖల అధికారులు స్పందించి రైతులకు ఇబ్బందులు కలిగించే రీసార్ట్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్దంగా డబ్బు సంపాదనే లక్ష్యంగా తమ వ్యావారాలను కొనసాగించే రీసార్ట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న రీసార్ట్‌లపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కబ్జాలపై అధికారుల ఆరా

▶▶ పేదలకు పట్టాలు ఎన్ని....కబ్జా చేసింది ఎవరు ▶▶ జల్ పల్లి పెద్ద చెరువు కట్ట కింద కబ్జాలు చేసిన వారిపై చర్యలు తప్పవు ▶▶ త్వరలో కూల్చడం ఖాయం ఆర్డిఓ సూరజ్ కుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి18):ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్. జల్ పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు కట్ట కింద 223 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసి పేదలకు అమ్మి సొమ్ము చేసుకుం టున్నారు. ఈ విషయంపై పలు పత్రికలో వార్తలు రావడంతో స్పందించిన ఆర్డీవో సూరజ్ కుమార్. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసీపీ బి శ్రీనివాస్, బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి,జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వసంత,పహాడీ షరీఫ్ ఎస్సై భాస్కర్ పోలీస్ సిబ్బందితో కలసి జల్ పల్లి పెద్ద చెరువు కట్టకింద 223 సర్వేనెంబర్ గల భూమిని గురువారం సందర్శించారు. మిగతా 2లో

# ఆధార్ సేవలకు పొరుగూరికి పోవాల్సిందేనా

▶▶ ఉదయం ఆరింటికే కాలు చెప్పులతో లైన్

▶▶ కందుకూరులో ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 18): ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ సంక్షేమ పథకానికైనా ఆధార్ కార్డు ప్రధాన భూమిక. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులకు ఆధార్ కార్డు తో ఎంతో అవసరం ఏర్పడింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నారు. మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 18 )ఆమనగల్ పట్టణంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆమనగల్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఎమ్మెల్యేను శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఠాగూర్ బాలాజీ సింగ్ తో కలిసి కేకును కట్ చేశారు . ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు నారాయణరెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 80 మంది రక్తదానం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని ముర్తుజపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారికి ఉచిత వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, కృా ఎష్టా నాయక్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వస్పుల మాన్నయ్య, జగన్, వాటర్ బాబా, శ్రీశైలం, శ్రీకాంత్, ప్రసాద్, కరీం, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ సంఘాల నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) ःఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యవర్గ కార్యదర్శి కాసుల సుభాన్‌గౌడ్ అన్నారు. గురువారం దివంగత నేత ఎన్టీరామారావు వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఎన్టీరామారావు చేసిన సేవలు ఎప్పటికి చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 18) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశానికి తెలుగువాడి గొప్పతనాన్ని చాటిన మహానీయుడని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కత్తి దామోదర్‌రావు అన్నారు. గురువారం ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘువులు, బండ్లగూడ జాగీర్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజుగౌడ్‌లు పాల్గొన్నారు.

# గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష.. విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన

**- 6 మంది విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో దరఖాస్తు**

**- పేద విద్యార్థులందరూ ఈనెల 20న దరఖాస్తు చేసుకోవాలి**

**- ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 18): యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం. అన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల గిరిజన సంక్షేమ గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల మరియు గురుకులాల ఐదవ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు కల్పించామని ప్రిన్సిపాల్ కూకుంట్ల యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం ప్రతి గ్రామంలో కరపత్రాలను పంచారు. కొంతమంది తల్లిదండ్రులు ముందుకొచ్చి ఉపాధ్యాయుల సమక్షంలోనే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ లో 6 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. తమ ఉపాధ్యాయు లు గ్రామాలలో ప్రచారం చేయడం వల్ల కొద్దిమందికైనా చైతన్య పరిచినందుకు మాకు సంతోషంగా ఉందని తెలియజేశారు. మిగతా పేద విద్యార్థులందరూ ఈ నెల 20న పరీక్ష దరఖాస్తు చేసుకునే గడువు ముగుస్తుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలపై అధికారుల ఆరా



**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు కట్ట కింద గల 223 సర్వే నెంబర్ లో గతంలో ప్రభుత్వం కొంతమంది పేదలకు పట్టాలు ఇచ్చింది. ఇదే అదునుగా భావించిన కొంతమంది నాయకులు, లీడర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పేదలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్కడ ప్రభుత్వ భూమి ఎంత ఉంది, పట్టా భూమి ఎంత ఉంది, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ ఎంత, ఫిరంగినాల ఎంతవరకు ఉంది అనే కోణంలో సర్వే చేసి కలెక్టర్ కి నివేదిక పంపుతామని అన్నారు. ప్రభుత్వ భూమినీ ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి పేదలకు అమ్మి సొమ్ము చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే కలెక్టర్ ఆదేశాలతో జల్ పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు కట్ట కింద 223 సర్వేనెంబర్ లో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం ఖాయమని అన్నారు ఆర్డీవో సూరజ్ కుమార్.

# ఆధార్ సేవలకు పొరుగూరికి పోవాల్సిందేనా



**మొదటిపేజీ తరువాయి...**

తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకోవడానికి అప్డేట్ ఎంతో అవసరం ఏర్పడింది. దీనికి ప్రజలు ఆధార్ సెంటర్ కు పరుగులు పెట్టాల్సి వస్తుంది. కందుకూరు మండలంలో గత కొన్ని రోజులుగా ఆధార్ సేవలు నిలిచిపోవడంతో పొరుగు మండలాలు యాచారం, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, నగరంలోని కర్మాన్ఘాట్, సంతోష్ నగర్ ప్రాంతాలకు ఉన్నారు. కందుకూరు మండలానికి అతి సమీపములో ఉన్న యాచారం మండలానికి ఆధార్ సేవలను ఉపయోగించడానికి వెళ్లడంతో అక్కడ ఉదయం ఆరు గంటల నుండే చెప్పులతో కూడిన క్యూ లైను దర్శనం ఇస్తుంది. అక్కడ కొంతమందికే అవకాశముండడంతో మరి కొంతమంది నిరాశతో వెనుదిరిగి వస్తున్నారు. ఈ కేవైసీ ఈనెల 31 గడువు ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతూ ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపి కందుకూరులో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ భావం ఉట్టి పడేలా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,18): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 26న, నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ గౌతం ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని, ఇందుకు అధికారులు అందరూ సమన్వయంతో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు గణతంత్ర దినోత్సవం సందర్భంగా, జాతీయ పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందనం కార్యక్రమాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని తెలిపారు. అలాగే, కలెక్టరేట్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం నిర్వహణ విషయాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేదికను పుష్పాలతో అందంగా అలంకరించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందచేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. ఇక జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సీపీవో తయారు చేయాలని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించే బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ఈ వేడుకల్లో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం, ఆటంకం కలుగకుండా శాఖ అధికారులు ఇప్పటి నుంచే మరమ్మతులు, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్తు శాఖ జిల్లా అధికారికి సూచించారు. ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులను, స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించి వారికి ఆతిథ్యం అందించాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని, వేడుక విజయవంతమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ గౌతమ్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, జిల్లా కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అజ్మీర్‌లో ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 18): అజ్మీర్‌లో హజ్రత్ ఖ్వాజ మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు సందర్భంగా గురువారం మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ ఆధ్వర్యంలో స్థానిక మహబూబ్‌సుభానీ దర్గాలో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 812వ ఉర్సు సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఖీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం కొడంగల్ మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మిఠాయి రాజు, సయ్యద్ ఖైరత్‌అలీ ఖాద్రీ, అబ్దుల్ కరీం, సయ్యద్ ఇసాక్ పాష, షేక్ ఆదిల్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ, సలావుద్దీన్ ఖాద్రీ, షాకీర్ ఖాద్రీ, నయీం, రహమత్‌ఖాన్, నసీరుద్దీన్, సయ్యద్ ముజీబ్, ఆమేర్, షేక్ సాబేర్, షేక్ రుమాన్, ఎండీ.ఖదీర్ పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల అసలైన నాయకుడు ఎన్టీఆర్

**నాగారంలో వైభవంగా 28వ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు....ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కందికంటి అశోక్ గౌడ్**

కీసర,మేజర్ న్యూస్:తెలుగు ప్రజల ఆత్మగౌరవంను ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన మహా నాయకుడు, పాలకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు టిడిపి కందికంటి అశోక్ గౌడ్ పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి పురస్కరించుకుని నాగారం మున్సిపాలిటీలో టిడిపి అధ్యక్షుడు కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు చిత్రపటంకు ఘన నివాళులర్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కందికంటి అశోక్ గౌడ్, నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌగంట్ల చంద్రారెడ్డిలు విచ్చేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో తెలుగుదేశం పాలనను గుర్తుచేసుకుంటు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన ప్రజలందరిలో చిరస్మరణీయుడిగా నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, అన్నంరాజు సురేష్, నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారగం ఉమా శంకర్ షేడ్స్ గౌడ్, ఉపాధ్యక్షులు ,కోటేశ్వరరావు రంగారావు కార్యకర్తలు శివాజీ, ఉతిష్ట, రామయ్య సీనియర్ లీడర్స్ సుబ్బారావు, , నాగేశ్వరరావు, ఐదో వార్డు కంటెస్టు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొండ సుజాత, పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి మాతిరెడ్డి యాది రెడ్డి, సుదర్శన్, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు వేముల సంజీవ్ గౌడ్, పోచారం ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు , శ్రీశైలం, రామచంద్రగౌడ్, జవహర్ నగర్ వెంకటరమణ పలువురు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్

**ఎన్టీఆర్ 28వ వర్ధంతిలో టీడీపీ నాయకులు**



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 18): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశారని టీడీపీ వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి తలారి శేఖర్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐబీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ దేశాల్లో తెలుగు వారి ఖ్యాతికి ఎన్టీఆర్ గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శాంతికుమార్, బిచ్చప్ప, శ్రీశైలం, చంద్రమౌళి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యా సంక్షేమానికి ఎమ్మెల్యే టీఆర్ఆర్ కృషి ఎనలేనిది

★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 18):ప్రజా ఆరోగ్యా సంక్షేమానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి ఎనలేనిదని ఇంకచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన సొంత నిధులతో మినీ అంబులెన్స్ ని ఇప్పించారు దానికి ఉన్న స్టిక్కర్ ని అప్పట్లో తొలగించారు. బిఎస్ ఆంజనేయులు చొరవ తీసుకొని మినీ అంబులెన్స్ కు స్టిక్కర్ వేయించేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రప్రకాష్, నాయకులు కృష్ణ, భాస్కర్, వెంకటేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నృత్య శిరోమణి అవార్డు గ్రహీతకు సజ్జనార్ ఘన సన్మానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18) : హకీంపేట డిపో కు చెందిన ఆర్ టి సి ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ మురారి రామమోహన్ నృత్య శిరోమణి అవార్డు అందుకున్న సందర్భంగా ఆర్టీసీ ఎం డి సజ్జనార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... కలను, కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. మురారి రామమోహన్ఈనెల 12న, జరిగిన త్యాగరాయ గాణ సభలో మహతి థియేటర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనపర్చటంతో, సహస్రదాని డాక్టర్: మాడుగుల నాగ ఫణి శర్మ చేతుల మీదుగా మురారి రామమోహన్ శిరోమణి అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

## అడ్డదారిలో ఇంటి నంబర్ల కేటాయింపుపై డిపిఓకు పిర్యాదు చేసిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 18) : అక్రమార్జనే ధ్యేయంగా అడ్డదారులలో ఇంటి నంబర్లు ఇచ్చిన పంచాయితీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ గురువారం జిల్లా పంచాయితీ అధికారికి పిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 66 ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేకున్నా ఖాళీ స్థలాలకు గ్రామ సర్పంచ్ సహకారంతో పంచాయితీ కార్యదర్శి ఇంటి నంబర్లు ఇచ్చి అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆమె పిర్యాదులో పేర్కొన్నారు. అడ్డదారిలో ఇంటి నంబర్ల కేటాయింపుపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# ఈ నెల 20,21న ఓటర్ నమోదుకు స్పెషల్ క్యాంపైన్ డే

***మొదటిపేజీ తరువాయి...*** బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటరు జాబితా మరియు సంబంధిత ఫారాలు 6,7,8 లను ఉదయం 10:00 గంటల నుండి అందుబాటులో ఉంటారన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదుతో పాటు సవరణలు, చిరునామా మార్పులు చేర్పులతో పాటు ఇతర క్లైయిములు, అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రవాణా శాఖ రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 18); రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం నాడు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసిన సందర్భంలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నె గూడ ప్రాంతంలో రామోజీ ఫౌండేషన్‌నూతనంగా నిర్మించిన ఆర్టి ఏ కార్యాలయాన్ని రోడ్డు రవాణా శాఖ బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.... రవాణా శాఖ అధికారులు బస్సుల ఫిట్నెస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లే బస్సులపై అప్రమత్తంగా ఉండాలని అధిక లోడు తీసుకపోకుండా అధికారులు ఎప్పటికప్పుడు బస్సులను తనిఖీ చేయాలని పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెసు సీనియర్ నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, ఐ ఎన్ టి యు సి జిల్లా కన్వీనర్ సామ భాస్కర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సేవ పురస్కారానికి ఎంపికైన సదానంద స్వామి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 18): నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ సంస్థ ద్వారా స్వామి వివేకానంద సేవ పురస్కారం 2024 సంవత్సరానికి గాను శ్రీ కాకి సదానంద స్వామి ముదిరాజ్ ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ బత్తుల హేమంత్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని నేడు నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగే స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్, తెలంగాణ శాసన మండలి సభ్యులు బొగ్గారపు దయానంద్ గుప్త, ప్రముఖ సినీ నటులు మాజీ మంత్రి డాక్టర్ బాబు మోహన్ పాల్గొని అవార్డును ప్రధానం చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ అవార్డుకు కాకి సదానంద స్వామి ముదిరాజ్ కందుకూరు మండలం అన్నోజిగూడ అనేక వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, దుస్తులు పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం వృద్ధాశ్రమాలకు వివిధ రకాల వస్తువులను పంపిణీ , అనాధాశ్రమ పిల్లలకు వివిధ రకాలైనటువంటి సేవలు అందించినందుకు పురస్కారం లభించినట్లు తెలిపారు.

## సేవలలో గొప్ప సేవ సమాజ సేవ - మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 18): సేవలలో గొప్ప సేవా సమాసేవ అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలోని రాఘవేంద్ర మెడికల్ షాపు నిర్వహకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కంచకూరి వెంకటేశ్వర్లు గుప్త తండ్రి కీ.శేలు కుంచకూరి జనార్ధన్ వర్ధంతి పురస్కరించుకుని గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు డిక్షనరీలు అందజేశారు. ఈసందర్భంగా వెంక టేశ్వర్లు గుప్త మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మా తండ్రి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంతృప్తిగా ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుంచకూరి యాదయ్య, సత్యనారాయణ గుప్త, హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయం

**- మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18) : రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు బిఆర్ఎస్ సమాయాత్తమవుతున్నట్లు మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని బిఆర్ఎస్ భవన్‌లో బుధవారం బిఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందని , ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరైనట్లు మాజీ ఎంపిపి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఖరారు చేసే బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేలా పార్టీ శ్రేణులకు హరీష్‌రావు దిశానిర్ధేశం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడంలో తాత్సారం చేస్తున్నందున ప్రజలంతా బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటడం ఖాయమని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సన్నాహక సమావేశానికి తనతో పాటు బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయ డైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, ఇర్విన్ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాడ్గుల సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరైనట్లు మాజీ ఎంపిపి వివరించారు.

## కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 16న సమ్మె



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 18):మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 16న సమ్మె నిర్వహిస్తున్నామని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలీ దేవేందర్ మణికొండ మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త జాయింట్ ప్లాట్‌పాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలపై అనేక మార్లు సమ్మెలో ధర్నాలు వినతులు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని కనీసం ఇప్పటి ప్రభుత్వం అయినా పట్టించుకొని ప్రభుత్వం మున్సిపల్ అధికారులకు 26వేల రూపాయలు జీతం, ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని అలాగే ఇతర సమస్యలను పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, మణికొండ సిఐటియు మున్సిపల్ కార్మికులు టి. చంద్రశేఖర్, విజయ, వరలక్ష్మి, జయ శ్రీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డిపై అభిమానం చాటుకున్న ప్రజాప్రతినిధులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18):కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించినట్లు మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలానికి చెందిన పార్టీ శ్రేణులతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంజనేయస్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభిమానం చాటుకున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు వాడ్యాల వెంకట్‌రాంరెడ్డి, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారని జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డిలు తెలిపారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడిన్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 18): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రచార కమిటి ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు వివరించినట్లు తెలిపారు. ఆయన వెంట అందుగుల సత్యనారాయణ, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**-ఎన్కతల మహేందర్‌గౌడ్, మల్లయ్యగౌడ్ జ్ఞాపకార్థంగా వాలీబాల్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) :క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి అనుబంధ గ్రామమైన మడికట్టు గ్రామంలో ఎన్కతల మల్లయ్యగౌడ్ జ్ఞాపకార్థంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈపోటీలను చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాటాడుతూ..... క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయన్నారు. యువతను మంచి మార్గంలో నడిపించే శక్తి క్రీడలకు మాత్రమే ఉందని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. ఎన్కతల రవీందర్‌గౌడ్, కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 4జట్లు పాల్గొనగా మొదటి విజేతగా ధర్మసాగర్ బాలకృష్ణ జట్టు, ద్వితీయ స్థానంలో న్యాలట గణేష్ జట్టు గెలుపొందాయి. రన్నర్ జట్టుగా అనిల్, నాగేష్ జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు చేవెళ్ల సీఐ బహుమతులు అందజేశారు. ధన్నరం జశ్వంత్ బహుమతులు ఇప్పించి క్రీడాకారులను ప్రోత్సహించారు. గెలుపొందిన జట్లకు తంగడిపల్లి ఉపసర్పంచ్ రామస్వామి బాల్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో రామస్వామి, గుణశేఖర్, ఆర్.సుధాకర్‌రెడ్డి, కె.మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కంకంటి మల్లేష్, ఉపాధ్యక్షుడు నాగేష్, గోవర్ధన్, జైపాల్‌రెడ్డి, ఆశోక్, యాదగిరి, యాదయ్య, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను

### కలసిన గౌడ సంఘం నాయకులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 18) : కల్లు గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ కల్లు గీత సంఘాల సమన్వయ కమీటి చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్ గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి ఈ మేరకు సమస్యలు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాలలో 20వేల కోట్లు కేటాయించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారని గుర్తు చేశారు. ప్రమాధవశాత్తు మరణించిన వారికి రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్సిగ్రేషన్‌ను విడుదల చేసే విధంగా కృషి చేయాలని, కల్లు గీత వృత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రిని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బల్మూర్ వెంకట్‌ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం హర్షనీయం

### మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 18): ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ను అధిష్టానం ఎంపిక చేయడం ఎంతో సంతోషమని గురువారం మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి నాయకుడిగా గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సమస్యలపై పోరాడి జైలు పాలు కూడా కావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పేపర్ లీకేజీ, నిరుద్యోగ సమస్య హాస్టల్లో విధ్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన బల్మూర్ వెంకట్ ను అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీగా నియామకం చేయడం హర్షదాయకమని అన్నారు.పనిచేసిన ప్రతి సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి పదవులు ఇస్తుందనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సమన్యాయం జరుగుతుంది

-20న కోట్‌పల్లి మండల కమిటీ ఎన్నిక -ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ



కోటపల్లి, మేజర్ న్యూస్(జనవరి18):ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో ఈ నెల 20వ తేదీన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ వేసేందుకు గురువారం కోట్పల్లి మండల నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే మాదిగలకు, ఉప కులాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎమ్మార్పీఎస్ సంస్థ గతంగా నిర్మాణం చేస్తున్నామని దానివల్ల మాదిగలు సంఘటితం అవుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సమన్యాయం జరుగుతుందన్న భావనతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లోని గ్రామాలకు సంబంధించిన నాయకులతో కమిటీని నిర్వహించడం జరుగుతుందని. ఈ కమిటీ ద్వారా మాదిగల్లో చైతన్యాన్ని తేవాలా తమ లక్ష్యం అని అన్నారు. జనవరి 20వ తారీకు కోటపల్లి మండల కేంద్రంలో కమిటీని వేయడం జరుగుతుందని అందుకు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున మాదిగలు తరలి రావాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు వెంకట్ మాదిగ, ప్రసాద్ మాదిగ, చిన్న మాదిగ, నవీన్ మాదిగ,సంతు కుమార్ మాదిగలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి





బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 18): బషీరాబాద్ మండలం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ బషీరాబాద్ మండలం లోని ఊరూరా జెండా ఆవిష్కరణ మరియు సన్మాన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రని అభివృద్ధి కీ దూరం చేసిందని ముఖ్యంగా తాండూర్‌లో అభివృద్ధి కాగితాలకే పరిమితం అయిందని ఎన్నికల ప్రచారంలో పెద్దలు సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించడం జరిగిందని త్వరలో మిగిలిన గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటమని అన్నారు. అలాగే తాండూర్ నియోజకవర్గం లో ఉన్న యువతకీ ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో నియోజకవర్గం లో జాబ్ మేళా కూడా నిర్వహించబోతున్నమని తాండూర్ లో ఉన్న వనరులతో ఇక్కడే సంపద సృష్టించి ప్రజలకు మేలు చేస్తామని అన్నారు. అలగే రానున్న 5 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి విద్య వైద్యం తో పాటు రోడ్లు నిర్మాణం చేసి ప్రజలకు మంచి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి సోసైటి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ , సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు యంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షునిగా కె.మాధవ రెడ్డి నియమాకం

- బీజెపీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు మాధవరెడ్డికి ఫోన్‌లో సమాచారం అందించిన పార్టీ ఆధిష్టానం

- నేడో,రేపో అధికారికంగా ప్రకటించనున్న ఆదిష్టానం - సంబరాల్లో మునిగిన బీజేపీ శ్రేణులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి18): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కె.మాధవ రెడ్డిని నియ మిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఫోన్‌లో మాధవ రెడ్డికి సమాచారం అందించారు.ఢీల్లీ పర్యటనలో ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు రాగానే నూతన జిల్లా అధ్యక్షుడి నియమాకానికి సంబంధించిన ప్రకటనను అధికారికంగా వెల్లడించనున్నట్లు తెలుస్తుంది.ఇది వరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా టి.సధానందరెడ్డి కొనసాగారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా మాధవరెడ్డి నియామకమయ్యారని సమాచారం అందడంతో బీజేపీ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. రాష్ట్ర పార్టీ నుంచి బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా మాదవరెడ్డిని నియమించారని సమాచారం అందించడంతో వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసం, కార్యాలయం వద్ద నాయకులు బాణాసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుకున్నారు. అనంతరం శివారెడ్డిపేటలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ ఇంటి వద్దకు బీజేపీ నాయకులు చేరుకుని సంబురాలు జరుపుకున్నారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పని చేస్తానని, అందరిని కలుపుకొని పోతానని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా నుంచి బీజేపీ మంచి ఓట్లు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ పదవి అందించడంలో కృషి చేసిన విశ్వేశ్వర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కర సేవకుడిగా ప్రారంభమైన నా జీవితం రామ మందిరంలో ప్రారంభోత్సవం చూస్తున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు. అయితే మాదవరెడ్డి ఏబీవీపీ నాయకుడిగా మొదలైన 1992లో కరసేవకు వెళ్లారు.అనంతరం పార్టీలో కార్యకర్తగా మొదలై నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందించారు.తాజాగా బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియ మితులయ్యారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తాం

-ఆరు వందలకే ఇసుక ట్రాక్టర్ - ఏడు ఇసుక లభ్యత కేంద్రాలు గుర్తింపు - ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 18): ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే ఇకా నుండి వాహనాలను సీజ్ చేస్తాం అని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇసుక తరలింపు కు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తుందని అక్రమ ఇసుక తరలింపు కు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయి అని ఆయన అన్నారు. తాండూరు సెగ్మెంట్ లో నీ వివిధ మండలాలకు చెందిన తహశీల్దార్, ఎంపిడిఓలు డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐ లతో కలిసి గురువారం నాడు తాండూరు టౌన్ లోని ఆర్డీవో కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలకు శ్రీకారం చుట్టిన ట్లూఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఆరు వందల రూపాయల మేరకు ఒక్క ఇసుక ట్రాక్టర్ కు అనుమతి ఇస్తున్నట్లు చెప్పారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్, అధికారుల సమక్షంలో సెగ్మెంట్ లో ఏడు ఇసుక లభ్యత కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు ఇందులో తాండూరు మండలంలో పాత తాండూరు, వీర్సెట్ పల్లీ, ఖంజపుర్, బషీరాబాద్ లో నీ నావంగి, గంగ్వార్, పెద్దెమూల్ లోని రేగొండి, కొండాపూర్, ప్రాంతాలను గుర్తించారు. ఇసుక అవసరం ఉన్నా ప్రజలు ఆయా తహశీల్దార్ కార్యాలయంలో ఆరు వందల రూపాయల డీడీ లు చెల్లించి అనుమతి పొందాలని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. గ్రామాల్లోని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ లోని వారు మున్సిపల్ సిబ్బంది ద్వారా తగు ధృవ పత్రన్ని జత చేసి అనుమతులు పొందాలని అన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్ లను, లారీలను ఇక నుండి సీజ్ చేస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎడి జాకబ్, డి ఎస్ పి శేఖర్ గౌడ్, సిఐ రాంబాబు, అయా మండలాల తహశీల్దార్ లు, ఎస్ ఐ, లు ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 18):కుల్కచర్ల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గుడాల యాదయ్య అనారోగ్యంతో మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ బాధిత కుటుంబానికి పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో చాపలగూడెం సర్పంచ్ లక్ష్మణ్, అజయ్ కుమార్ రెడ్డి,కాటన్ పల్లి అంజిలయ్య,గాంగ్య నాయక్,మహిపాల్, వెంకట్రాములు, యాదయ్య, వెంకటయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా బరితెగింపు..



- అక్రమ నిర్మాణాలకు బడంగ్ పేట్ అడ్డగా మారింది
- రాజకీయ నాయకుల అండదండలతో భూ కబ్జాలు
- యధేచ్ఛగా కబ్జాలు జరుగుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రజా ప్రతినిధులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- అనుమతులు లేని బహుళ అంతస్తులు, సెల్లార్లు
- టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలు గాలికి వదిలిన వైనం







బాలాపూర్, మేజర్ న్యూస్(జనవరి 18): ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. కొంతమంది అవినీతి అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు,భూ కబ్జాదారుల పుణ్యమా అని రాత్రికి రాత్రి కబ్జాలపర్వం నిరాటంకంగా కొన సాగుతుంది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ అపోలో ఫార్మసీ ఎదురుగా స్థలాలు కబ్జాకు గురి అవుతున్న అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడడం లేదు. కబ్జాదారుల కబంధ హస్తాలలో చిక్కుకొని ప్రభుత్వ స్థలాలు విల విలలాడుతున్నాయి. కళ్ళముందే కబ్జా అవుతున్న అధికారులకు మాత్రం పట్టింపు లేదు సర్వేలకే పరిమితమై అక్రమ నిర్మాణాలను అడ్డుకోలేకపోతున్న అధికారుల పనితీరును స్థానికులు విమర్శిస్తున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మక చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన ప్రణాళికతో ఉండగా కొన్ని శాఖల సమన్వయ లోపంమరేమో తెలియదు కానీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ, సర్కస్ సెంటర్లో స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయి. చెరువుల ఆనవాలు పూర్తిగా కనుమరుగైన పరిస్థితి అక్కడ కనిపిస్తోందినీ పలువురు చర్చించుకుంటున్నారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు కబ్జాదారులు ప్రభుత్వ భూమిపై కన్ను వేసి పాగా వేస్తున్నారు. రాత్రికి రాత్రే పెద్ద పెద్ద షెడ్లు అక్కడ వెలుస్తున్నాయి. ఆ ప్రాంతాన్ని రాత్రికి రాత్రే చదును చేసి మట్టి పోసి కబ్జాలు చేసి పేదలకు విక్రయించి లక్షల కోట్లలో ఆదాయం సంపాదిస్తున్నారు. పేదలు ప్రభుత్వ స్థలంలో ఇల్లర్లు నిర్మించుకొని బలి పశువులు అవుతున్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారుల అండదండలతో గత రెండు సంవత్సరాల నుంచి జోరుగా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉందని ఇంత జరుగుతున్నా కబ్జాలు కొనసాగిస్తున్నారని పలు పత్రికల్లో మీడియాలలో పుంఖానులు పుంఖాలుగా వార్తా కథనాలు వస్తున్న అధికారులకు చలనం లేదని స్థానికులు గుసగుసలు వినపడుతున్నాయి. ఇరిగేషన్ అధికారులు సర్వే చేయడానికి మాత్రం పరిమితమయ్యారు. కబ్జాలకు ఆక్రమణలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఇదే అదనుగా భావించి మీర్ పేట్ లోని సర్వే నెంబర్ 119 లో అక్రమ నిర్మాణాలు అనేక వెలుస్తున్నాయి. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడలో అక్రమ నిర్మాణాలకు రాజకీయ ప్రజా ప్రతినిధులకు వత్తాసు అధికారులు పలుకుతున్నారు. అనుమతు లేని బహుళ అంతస్తులు, సెల్లర్లు నిర్మాణాలు వెలుస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలు గాలికి వదిలేస్తూ... సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలను చేపట్టిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. నిర్మాణదారులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చైర్మన్లు దళారులుగా వ్యవహరిస్తూ కాసులు దన్నుకుంటున్నారని పలువురు అనుకుంటున్నారు. చెరువు ఉండవలసిన ప్రాంతంలో పెద్ద పెద్ద షెడ్లు ఇప్పుడు దర్శనం ఇస్తున్నాయి. కాలనీలో స్థానికంగా నివసించే వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే కొంతమంది వ్యక్తులు రాజకీయ నాయకులు కొంతమంది నాయకులు కబ్జాలకు ఎగబడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నూతనంగా బాలాపూర్ తాసిల్దార్ రావడం గతంలో ఉన్న తహసిల్దార్ కూడా పట్టించుకోకపోవడం గత సంవత్సరం నుండి కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎకరాల భూమి విచ్చలవిడిగా అన్యాక్రాంతం అవుతుంది. ఇంత కబ్జా అవుతున్న అధికారులు ఎక్కడ అధికారులు నిద్రపోతున్నారు...? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? ఆర్డీవో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుంటే ప్రభుత్వ స్థలానికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది లేకపోతే ఉన్న కొంత స్థలం కూడా కబ్జాదారుల కబంధహస్తాలలో చిక్కుకుపోతుందని,ప్రభుత్వ స్థలాలు కాపాడాలని అని ప్రజలు అంటున్నారు.

## భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 18); ఈనెల 11వ తేదీన తన భర్త మహమ్మద్ ఫరీద్ ఖురేషీ(31) ఆరోగ్యం బాగోలేదని కోఠిలోని చెవి ముక్కు గొంతు ఆసుపత్రికి వెళ్లారని, ఆ పిదప అతను ఎక్కడికి వెళ్ళాడో తెలియలేదని, సాయంత్రం వరకు ఇంటికి రాలేదని అతని ఫోన్ కు ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని భార్య హీనా బేగం బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటరెడ్డి కి (మహమ్మద్ ఫరీద్ ఖురిషి) భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వారి బంధువులకు తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా సమాచారం లేదని తెలిపారు. సమాచారం తెలిసినవారు 81211187364 లేదా ఎస్సై కే .మహేందర్ మొబైల్ నెంబర్ 9603491875 నెంబర్లకు సమాచారం అందించాలని కోరాతూ బాలాపూర్ సీఐ వెంక రెడ్డి పత్రిక కు ఒక ప్రకటన విడుదల చేశారు.

## దీపా దాస్ మున్షికి శుభాకాంక్షలు తెలిపిన వై.అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి18):తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల శ్రేయస్సు కై అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు తమ వంటి నాయకుల తోడు ఉండాలని దీప దాస్ మున్షిని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు అహ్మద్ భామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నామినేషన్గా బల్మూర్ వెంకట్,మహేష్ కుమార్ గౌడ్

శుభాకాంక్షలు తెలిపిన మన్న రవికుమార్



జల్ పల్లి,మేజర్ న్యూస్ (జనవరి18): అసెంబ్లీలో ఎమ్మెల్సీ గా నామినేషన్ దాఖలు చేసిన మహేష్ కుమార్ గౌడ్ , బల్మూరు వెంకట్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మన్న రవికుమార్. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని, అంచలంచలుగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రజలకు మరింత సేవ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ నేత, కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రేటర్ మాజీ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి నేత,తలాటి రమేష్ నేత, మన్న అశోక్ నేత, ఆలే నరేందర్ నేత, సంగిశెట్టి సత్యసాయి బాబా నేత, సంగేపు రమేష్ నేత, మాచర్ల రాజు నేత, కర్నాటి లింగయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థచింతన లేని సేవలకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు

-కలకొండలో హైద్రాబాద్ కామినేని ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు -సర్వ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ -ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, సి.ఐ రాజశేఖర్‌లు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18): స్వార్థచింతనలేని సేవలకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు ఉంటుందని కలకొండ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. మారుమూల గ్రామాల పేదల ఇబ్బందులు గుర్తించి తమ కలకొండలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కామినేని ఆసుపత్రి వారికి, దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో హైద్రాబాద్ కామినేని ఆసుపతిర వారిచే ఉచిత వైద్య శిబిరం, సర్వ్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంతో పాటు టిఎస్ ఆర్టీసి వారిచే దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి , మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆయా కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పదవులతో నిమిత్తం లేకుండా దశాబ్దాల కాలంగా తన విద్యాసంస్థల్లో పేదవిద్యార్థులకు చేయూతనందించడమే కాకుండ శాసనమండలి సభ్యులుగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పనిచేసినట్లు కొనియాడారు. తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన కామినేని ఆసుపత్రి వారికి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన సర్వ్ స్వచ్ఛంద సంస్థ వారికి, దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేసిన ఆర్టీసి వారికి సర్పంచ్ రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి పాలకవర్గసభ్యులు నకిరెకంటి లాలమ్మ, వార్డుసభ్యులు నాగేష్, అండాలు




వెంకటయ్య, వనజనర్సింహ్మా, తిరుపతమ్మ, మల్లేష్, కో-ఆప్షన్ సభ్యులు హన్మంత్‌రెడ్డి, సోమమ్మ, ఆర్టీసి బస్‌పాస్‌ల ఇంచార్జ్ శ్రీరాం, దివ్యాంగుల సంఘం నాయకులతో పాటు గ్రామస్థులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కామినేని ఆసుపత్రి వైద్య బృందం, సర్వ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అనిల్‌కుమార్‌గౌడ్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు డిపో కు చెందిన కండక్టర్ కుటుంబానికి అండగా నిలిచిన సంస్థ



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 18): తాండూరు ఆర్టీసీ డిపో కు చెందిన ఒక కండక్టర్ కుటుంబానికి ఆర్టీసీ సంస్థ అండగా నిలిచింది గత ఏడాది రోడ్ ప్రమాదంలో మరణించిన కండక్టర్ లక్ష్మణ్ కుటుంబానికి ఆర్టీసీ సంస్థ

## నలబై లక్షల చెక్‌ను ఇచ్చిన అధికారులు

ఉన్నతాధికారులు గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని బస్ భవన్ లో ఆర్టీసీ సంస్థ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు నలబై లక్షల రూపాయల చెక్ ను అందజేశారు. గత ఏడాది లక్ష్మణ్ జూన్ 22న హైదరబాద్ శివారు న జరిగిన ప్రమాదంలో మరణించారు అప్పట్లో లక్ష్మణ్ స్టాఫ్ శిక్షణ కు వెళ్లి ప్రమాదానికి గురైనారు. యుబి ఇ సూపర్ శ్యలరి సేవింగ్ అకౌంట్ సదుపాయం ద్వారా వచ్చిన ప్రమాదం భీమ సౌకర్యం ద్వారా ఈ డబ్బులు ఇచ్చారు ఆర్టీసీ సంస్థ తమ కుటుంబాన్ని అదుకుంది అని లక్ష్మణ్ బార్య జ్యోతి కుమారుడు అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈ డి కృష్ణ కాంత్, యూ బి ఇ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ పప్పు, తాండూరు డిపో మేనేజర్ సమత రెడ్డి తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేలా కార్యకర్తలు పని చేయాలి

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 18): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేలా పనిచేయాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులుమెతుకు ఆనంద్ సూచించారు. మండల పరిధిలోని వెల్చల్ మొరంగ పల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎవరు ఆ ధైర్య పడొద్దు అండగా ఉంటా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాచిరెడ్డి, లక్ష్మి, నాయకులు మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుశాల్ కుమార్, పి మల్లారెడ్డి, కుమ్మరిగూడెం కృష్ణ, పీజీ మల్లయ్య, పాండురంగ రెడ్డి, ఇబ్రహీం నరసింహులు, నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 18): ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో నగరంలోని రె నోవా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పద్మావతి మహమ్మద్ఆ రిప్ హుస్సేన్ సయ్యద్ జైనువద్దీన్ ఫరీద్‌లను అభినందించారు. ఉచిత ఆరోగ్య శిబిరాకి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ... ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండెకు సంబంధించిన 2డికొ, ఈసీజీ, బిఎండి, షుగర్, బిపి లాంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చామన్నారు. 200 మంది కి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో మండలబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్, స్థానిక సర్పంచ్ నర్సింలు, జహీర్, రఘు, మోసిన్, సుభాన్ ఖాన్, మహమ్మద్ కసిఫ్, ప్రమోద్, రాజ్ కుమార్, పారా మెడికల్ సిబ్బంది వైద్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## ★ కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 18):నిరుపేద కుటుంబాలకు కేఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేశ్వరమ్మ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్ల బచ్చయ్య హైదరాబాద్ లో మే పని చేస్తూ రెండవ అంతస్తుల భవనంపై నుంచి క్రింద పడి కాలు విరగడం జరిగింది. ఈ విషయం ట్రస్ట్ సభ్యుల ద్వారా తెలుసుకొని వెంటనే స్పందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తను అందుబాటులో లేని కారణంగా కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మతో భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ తిరుపతయ్య, ఇప్పాయిపల్లి సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, చాపలగూడెం సర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు అజయ్ కుమార్ రెడ్డి,రాఘవ రెడ్డి, శంకర్,నరేష్, శేఖర్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20, 21న నూతన ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

## -18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి - కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 18): నూతన ఓటర్ల నమోదుకు ఈ నెల 20, 21న మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునే విధంగా రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పంచాయితీ కార్యదర్శులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 18): తాండూరు మండల పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులు లాలప్ప, ఉపాధ్యక్షులు పక్రోజి, గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో గురువారం తాండూర్ శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందే విధంగా అధికారులు చూసుకోవాలని కోరుకుంటూ మీకు అన్ని విధాల అండదండలుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, బాలకృష్ణ, అశోక్, ఆనంద్, భవాని, కరుణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీలు ప్రారంభం

## జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 18): వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీలు ప్రారంభించినట్లు జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బాల్ రెడ్డిగూడెం, వెల్చల్, ఇజ్రా చిట్టెంపల్లి, సయ్యద్ అలీపూర్, చంద్రన్ పల్లి, అమ్రాది కుర్ద్ గ్రామాల్లో ఎంపీపీ వసంత వెంకట్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, సర్పంచులు చంద్రకళ, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, సత్య నారాయణ రెడ్డి, సునీత మల్లేశం, లక్ష్మిచంద్రకళ, నరసింహులు, కాశీరాం, కార్యదర్శులు ప్రవీణ్, వెంకటేశ్వర రెడ్డి, బాల్ రాజ్, వీణ, శ్రీజ ఆయా శాఖల అధికారులు నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల కోసం బాధిత కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి,మేజర్‌న్యూస్(జనవరి18):మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో మాసుల బాబు అనారోగ్యంతో బాధపడుతు బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి బాబు అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా గురువారం స్థానిక సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్ర శేఖర్, మొగులయ్య, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# రేపటి వరకు బషీరాబాద్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా పండుగ



**- అతి త్వరలో మెగా డీఎస్సీ - రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తాం - ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి - తాండూర్ నియోజకవర్గానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం**

**-తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 18)ః బషీరాబాద్ మండలం పరిధిలో వివిధ గ్రామాలలో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా సన్మానం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండలం పరిధిలోని ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి ఇస్మాయిల్ పూర్, జలాల్పూర్, నీలపల్లి, పర్వత్ పల్లి, హంక్యా నాయక్ తండా, భోజన తండా, నవల్గా, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు వేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఏ శాఖలో చూసిన అవినీతి అక్రమాలు అన్ని శాఖలలో అగమ్య గోచరంగా మార్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఒక మంచి మనసున్న ముఖ్యమంత్రి ఉన్నాడని తెలంగాణలో మంచి వనరులు ఉన్నాయన్నారు. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతోంది మన పిల్లలకు మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ఫిబ్రవరి రెండో వారంలో తాండూర్ నియోజకవర్గంలో మేఘా ఉద్యోగమేల కార్యక్రమం ద్వారా దాదాపు 50 కంపెనీలు తీసుకొని వచ్చి తాండూర్ నిరుద్యోగులకు ఉద్యోగమే ద్వారా అందరికీ ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ , లక్ష్మణ్, వెంకటేష్ మహారాజ్, మస్తాన్, యువ ప్రభంజనం వ్యవస్థాపకులు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హజ్రత్ జాంగిర్ పీర్ దర్గాలో ఘనంగా గంధోత్సవం

**మతసామరస్యాలకు అతీతంగా పాల్గొనేదే ఉర్సు ఉత్సవం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 18): కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామపంచాయతీ పరిధిలోని హజ్రత్ జాంగిర్ పీర్ దర్గాలో గురువారం గందోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, స్థానిక నాయకులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే జహంగీర్‌పీర్ దర్గా అభివృద్ధికి నోచుకోలేదని , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దర్గాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా భక్తులంతా పాల్గొనేదే ఉర్సు గందోత్సవమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, చౌదరి గూడ ఆంజనేయులు, ఆగిరి రవికుమార్ గుప్తా, గుండాల స్వాములయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# కోణాపూర్‌లో ఇళ్ల మధ్యనే మురుగు ప్రవాహం

**- ఇంటి అవరణలో తొలగించిన పాత విద్యుత్ స్తంభం - ప్రమాదకరంగా ఉందని చెప్పినా పట్టించుకోని పంచాయతీ అధికారులు**



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 18)ః తాండూరు మండలం కోణాపూర్ గ్రామంలోని 6వ వార్డు బీసీ కాలనీలో మురుగు నీరు ఇళ్ల వధ్యనే పారుతుంది. కాలనీలో బిరాములు ఇల్లు చివరగా ఉండటంతో ఊళ్లో మురుగు నీరంతా అయన ఇంటి ముందు చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన పేర్కొన్నారు. దోమలు, ఈగల బెడద పెరిగిపోయి కుటుంబం అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని బి.రాములు వాపోయారు. ఇదిలా ఉంటే ఇంటి ఆవరణలో విద్యుత్ స్తంభం ఉండగా, అది శిథిలావస్థకుచేరిందని, దాని పక్కనే కొత్త విద్యుత్ స్తంభాన్ని అమర్చారు. అయితే పాత విద్యుత్ స్తంభం తొలగించకుండా అక్కడే వదిలేశారు.అది కూడా ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. పిల్లలను ఆ స్తంభాన్ని పట్టుకుని అడుతుండటంతో అది మరింత ఊగుతుందని, ఎప్పుడు ఎవరిపై పడుతుందోనని ఆయన అందోళన వ్యక్తం చేశారు. వెంటనే మా ఇంటి ముందు విద్యుత్ స్తంభం తొలగించాలనిగ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన ఇంటి ముందు మురుగు నీరు నిలువ కుండా చూడాలని,అలాగే ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని బి.రాములు కోరారు.

## ఈ నెల 22 వరకు ఓటరు నమోదు సద్వినియోగం చేసుకోవాలి :ఆర్డీవో సూరజ్‌కుమార్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 18): అర్హులైన ప్రతి ఒక్కరు ఈ నెల 22 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందని ఆర్డీవో సూరజ్‌కుమార్ తెలిపారు. గురువారం కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితా జనవరి 6 వెల్లడించిన నాటికి మహేశ్వరం నియోజకవర్గంలో 5 లక్షల 55,141 ఓటర్లు నమోదు అయి ఉన్నారని తెలిపారు. 541 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. నూతనంగా 18 సంవత్సరాలు నిండిన 11 వేల 435 యువ ఓటర్లు నమోదు అయ్యారని వివరించారు. గతంలో 0.8 శాతం ఉండగా ప్రస్తుతం 2.6 శాతం యువ ఓటర్లు ఉన్నారని, సాధరంగా 3 శాతం ఉండాలన్నారు. 8 వేల 288 సీనియర్ సిటిజన్లు, 8 వేల 350 వికలాంగులు ఉన్నారన్నారు.నియోజకవర్గంలో 10 వేల మంది మృతి చెందినట్లు గుర్తించామని, 5 వేల ఓట్లు తొలగించామని, మిగితావాటిని తొలగించడానికి చర్యలు చేపట్టినట్లు ఆర్డీవో వివరించారు. ఒక వ్యక్తి మూడు నుండి నాలుగు పోలింగ్ కేంద్రాలలోపేర్లు నమోదు చేసుకున్నట్లు గుర్తించామని నియోజకవర్గంలో 13 వేల 500 ఓటర్లు ఉన్నారని ఎవరు నిజమైనా వారు గుర్తించి, ఎక్కువ చోట్ల నమోదు అయిన వారిని గుర్తించి తొలగిస్తామని ఆర్డీవో వివరించారు. కొత్త ఓటర్ల నమోదుకు ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్‌వోలు శని,ఆదివారాలలో దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆన్‌లైన్ కూడా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో కందుకూరు తాహసీల్దార్ కె.గోపాల్ పాల్గొన్నారు.

## యాచారంలో ఎన్నికల.. పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

**- అధికారులందరూ అందుబాటులో ఉండండి : తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 18): ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు మేరకు ప్రత్యేకంగా సమ్మరీ రివిజన్ 2024లో ఎన్నికల కార్యక్రమం నిర్వహించడం కోసం అధికారులు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాచారం మండలంలోని 24 గ్రామపంచాయతీలకు ఈనెల 20. 21 తేదీలలో పోలింగ్ బూతులను ప్రత్యేకంగా అధికారుల చేత పరిశీలించడం కోసం పర్యటన ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిటి కీర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) ఃప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో దామోదర్ అన్నారు. చేవెళ్లలోని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో గురువారం డివిజన్ స్థాయి ఆరోగ్య వైద్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని,సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణీ స్త్రీల నమోదు, బాలింతల సంరక్షణ, పర్యవేక్షణ శిశుపోషణ రక్షణ టీకాల నిర్వహణ ఫిర్యాదులు వస్తే ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. దగ్గు జలుబు జ్వరం తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే కరోనా టెస్ట్ చేయాలని సూచించారు. వైద్యులు సిబ్బంది, సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం చేయాలన్నారు. ఈసమావేశంలో వైద్య అధికారులు సంతోష, గోపాల్, సుదర్శన్, బలరాం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

### డిటిడిఓ కోటాజి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 18)ఃస్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని డిటిడిఓ కోటజీ అన్నారు. మండల పరిధిలోని పటేల్ చెరువు తండాలోసయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ, ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు కలిసి లంబాడా మహిళలకు రెసిడెన్సియల్ టైలరింగ్ ట్రైనింగ్ ఇచ్చారు. ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత ట్రైనింగ్ లో పాల్గొన్న 15 మంది మహిళలకు ఉషా కుట్టు మెషిన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొటాజి మాట్లాడుతూ..కుట్టు మెషిన్ ల ద్వారా డ్రెస్స్ లు, బ్యాగ్ లు వాటిని కుట్టి ఆర్థికంగా ఎదిగి జీవనోపాధి పొందలన్నారు. ఈ మిషన్లను వాడుకొని మహిళలు ఉషా శిలాయి స్కూల్స్ ని వాళ్ల వాళ్ల తండాలలో ఏర్పాటు చేసి తండాల లోని మరికొంత మందికి వివిధ రకాల కుట్లు నేర్పించడానికి ఉషా శిలాయి స్కూల్స్ నడపబోతునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, జడ్పిటిసి రాందాస్ నాయక్, పటేల్ చెర్వు తండా సర్పంచ్ శాంతి తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## 100% ఇంటి పన్ను వసూలు చెయ్యండి

### నాగారం మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్



కీసర,మేజర్ న్యూస్: నాగారం మున్సిపల్ పరిధిలో పన్ను వసూలు 100శాతం పూర్తిచేయాలని కమీషనర్ రాజేంద్ర కుమార్ వార్డు బిల్ కలెక్టర్లకు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేంద్ర కుమార్ వార్డు బిల్ కలెక్టర్లతో సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ 100% వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు మరియు లైసెన్స్ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు. మున్సిపల్ మేనేజర్ కె. చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనతోటే గ్రామ అభివృద్ధి సాధ్యం

### జిపిడిపి సమావేశంలో సర్పంచ్ జాము రవి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18) : మౌలిక సదుపాయాల కల్పన తోటే గ్రామ అభివృఎద్ధి సాధ్యమని మూడు చింతలపల్లి గ్రామ సర్పంచ్ జాము రవి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జిపిడిపి పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2024 - 2025 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ఏర్పాటు చేసి గ్రామంలో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృఎద్ధి కార్యక్రమాలకు ప్రణాళిక ను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరమణ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిసి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ఖాసిం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(జనవరి, 17): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలోని యెనిమిది మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ మహమ్మద్ ఖాసిం అన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన చేస్తూ, జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్, మల్కాజిగిరి, ఉప్పల్ లలో బాల బాలికల పాఠశాలు అలాగే, జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, హెచ్ఇసి, సిఈసి గ్రూప్స్ లో, పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కొరకు అలాగే 6,7,8వ తరగతి బ్యాక్లాగ్ ఖాళీలను (మైనారిటీలకు మాత్రమే) భర్తీ చేయనున్నామని, వీటి కోసం అర్హులైన మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దరఖాస్తులు వచ్చే నెల 6లోగా చేసుకోవాలన్నారు. జిల్లాలోని గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశం కోసం మైనారిటీస్ (ముస్లిమ్స్, క్రైస్తవులు, పార్సి,స్కిక్స్, జైన్స్, బుద్ధిస్ట్ విద్యార్థులకు 75 శాతం సీట్లతోపాటు నాన్ మైనారిటీలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతరులకు 25 శాతం రిజర్వేషన్ ఉందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ వెబ్సైట్లో ...tmreistelangana.cgg.gov.in లో వచ్చే నెల 6వ, తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని మహమ్మద్ ఖాసిం కోరారు.

## పెళ్లి చేసుకోమని అడిగినందుకు మహిళపై దాడి

### - మహిళపై దాడి చేసిన కుంట నరేందర్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు

### - కేసు నమోదు చేసిన మేడ్చల్ పోలీసులు





మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 18) :పెళ్లి చేసు కోమని అడిగినందుకు తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నర్సింహా రెడ్డి, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన కుంట నరేందర్ రెడ్డి అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని ఇదే విషయమై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఈ నెల 16న పిర్యాదు చేయగా 498 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. కేసు విషయమై పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు రాకపోవడంతో కుంట నరేందర్ రెడ్డిని నిలదీసేందుకు వెళ్లిన తనపై కర్రలు, పైపులతో నరేందర్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు రాజి రెడ్డి, మనెమ్మ, సుధాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, కల్పన, కిరణ్ రెడ్డి, నాగేష్ లు దాడి చేశారని అనంతరం గదిలో పడేసి నా కడుపులో కల్పన, భాగ్యలక్ష్మిలు తొక్కారని బాధితురాలు లిఖితపూర్వకంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు బుధవారం మేడ్చల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.నర్సింహా గౌడ్ 324, 342, 509, 506 రెడ్ విత్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నర్సింహా రెడ్డి తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

### ప్రధాన ఆచార్యులు సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,18): విద్యా సంవత్సరం 2024-25 లో ఐదవ తరగతిలో ప్రవేశానికి విటిజి - సెట్ - 2024 ఉమ్మడి ప్రవేశ పరీక్ష వచ్చే నెల11న ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం వొంటి గంట వరకు నిర్వవహించనున్నామని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) ప్రధాన ఆచార్యులు పి.సుధాకర్ తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ ప్రవేశ పరీక్ష ఎంపిక చేయబడిన కేంద్రాలలో, పాత జిల్లాల కేంద్రాలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతుదన్నారు. ప్రవేశ పరీక్ష రెండు గంటల వ్యవధిలో తెలుగు - 20, ఆంగ్లం -25, గణితం-25, పరిసరాల విజ్ఞాన -20, మెంటల్ ఎబిలిటీ-10 మార్కుల చొప్పున మొత్తం 100 మార్కులకు నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. అభ్యర్థులు 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతూ ఉండాలన్నారు. డిసెంబర్ 18, 2023 నుండి జనవరి 20, 2024 వరకు ఆన్లైన్ లో రూ.100లు రుసుమును చెల్లించి, ఒక ఫోన్ నెంబర్ తో అప్లై చేసుకోవచ్చున్నారు. వివరాల కొరకు ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకుల పాఠశాలల సొసైటీ లేదా ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లేదా టి.ఆర్.ఈ. ఐ.ఎస్ పాఠశాలల ప్రధానాచార్యులను కలిసి సంప్రదించవచ్చున్నారు. అలాగే, మరిన్ని వివరాల కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) ఉప్పల్ ప్రధాన చార్యులు పి.సుధాకర్ 7995010644 కు సంప్రదించవచ్చు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి18)ఃఈనెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శకటాలు, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే అసెట్స్ పంపిణీతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించెందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారంగా అందరినీ ఆహ్వానించాలని సూచించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు జాబితాను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నేత హన్మంత్‌రెడ్డి మృతి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 18): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హన్మంత్‌రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈయన గతంలో రెండు సార్లు టీడీపీ మండల అధ్యక్షుడిగా కొనసాగారు. 1987 నుంచి 1997 వరకు రెండు సార్లు మెట్లకుంట గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. టీడీపీ హాయంలో మండలాల వ్యవస్థ ఏర్పడిన మొదట్లో ఒక సారి ఎంపీపీగా, రెండో సారి వైస్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమీప బంధువు కావడంతో 2017లో రేవంత్‌రెడ్డితో పాటు ఆయన టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో కీలక భూమిక పోషిస్తూ నమ్మిన బంటుగా సేవలు అందించారు. హన్మంత్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం సొంత గ్రామం మెట్లకుంటలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

### చిలుముల్‌మైలారం మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌పాష



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 18): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చిలుముల్‌మైలారం గ్రామంలో గల తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాల (బాలుర) లో 2024-25 విద్యాసంవత్సరానికి 5, 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహబూబ్‌పాష గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6వ తేది వరకు నేరుగా పాఠశాలలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. 5వ తరగతిలో ప్రవేశాల కోసం మైనారిటీ విద్యార్థులు ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని, మిగతా వారికి లక్కీ డ్రా ద్వారా ప్రవేశాలు ఉంటాయన్నారు. 6, 7, 8 తరగతుల్లో మిగిలిన సీట్లకు (మైనారిటీలకు మాత్రమే) ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(18):స్వర్గీయ ఎన్టీఆర్ 28 వర్ధంతి పురస్కరించుకొని ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీటీడీపీ ఉమ్మడి మండల అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ ఆధ్వర్యంలోఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, సూర్యనారాయణ, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చడమే ప్రధానమంత్రి లక్ష్యం : సర్పంచ్ సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 18): భారత దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచం ప్రశంసించాలని, దేశంలో అందరికి సంక్షేమ ఫలాలు చేరాలనే ప్రధానమంత్రి నరేంద్రమోడి తీసుకున్న గొప్ప నిర్ణయమే వకసిత్ సంకల్పయాత్ర అని సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామానికి వికసిత్ సంక ల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో తెలపడానికి వికసిత్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మహేష్, అధికారులు రవీందర్, రాజు, వార్డు సభ్యులు బొక్క హన్మంత్‌రెడ్డి, అజీజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, గ్రామ పెద్దలు లోకేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అంజయ్య, కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, బస్వారెడ్డి, జంగారెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దర్శనానికి బయలు దేరిన స్వాములు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 18)ః మణికొండ మున్సిపల్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆద్వర్యంలో అయ్యప్ప స్వాములు 41వ దీక్ష ముగించుకొని మణికొండ శివాలయం నుండి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలు దేరడం జరిగింది. ఈ కార్యాక్రమంలో గురు స్వామి కె. ప్రభాకర్‌రెడ్డిస్వామి, రాఘవరెడ్డి స్వామి, రామచంద్రారెడ్డిస్వామి, శ్రీను స్వామి, పి.నిఖిల్ రాజు స్వామి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి. బీరప్ప, కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, కె.శ్రీనివాస్‌రెడ్డి, పి. రవి, డి. రాజేశ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 18)మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, టిడిపి కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ యాదిలాల్ చెప్పారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో టిడిపి వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన తో పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అర్థం నరసింహ, కండే సత్యం, భాస్కర్, పంచాక్షరి, కాలే మల్లయ్య, శంకర్, శివ, వెంకటయ్య, పెంటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించండి

### కమిషనర్‌కు వినతి పత్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి17):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చౌరస్తాలో డ్రైనేజీ పనులను ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ వసంతకు బుధవారం వినతి పత్రం అందజేశారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు.జల్ పల్లి మున్సిపాలిటీ ఎర్రకుంట చౌరస్తాలో డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై పారాడంతో రోడ్డు గుంతల మయంగా మారింది.దాని కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి టిప్పర్ లారీ కింద పడి మృతి చెందాడని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్ భారీ, సాదిక్ మహమ్మద్, జహంగీర్ ఖాన్, ఉమర్ బాహ్మధ్ లు కలిసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఎర్రకుంట చౌరస్తాలో డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యేవిధంగా కృషి చేస్తానని అన్నారు.

## ఫర్టిలైజర్ స్టాక్‌ను ఖచ్చితంగా ఈ పాస్‌లో నమోదు చేయాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 18) ఎరువుల డీలర్లు ఫర్టిలైజర్ స్టాకును ఖచ్చితంగా ఈ పాస్ లో నమోదు చేయాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి గీత ఆదేశించారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని ఎరువుల ఆధికృాఎత డీలర్ల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ పాస్ ఆధారంగా ఫర్టిలైజర్ నిలువలు ఉన్నాయా లేవా అని ఆమె చూసి ప్రతిరోజు స్టాక్ ను అప్డేట్ చేస్తున్నారా అని తనఖి చేశారు. అనంతరం మాట్లాడుతూ రోజు అమ్మిన స్టాక్ ను తీసివేసి, కొత్త స్టాక్ ను ఈ పాస్ లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవోఅరుణకుమారి డీలర్లు సురేష్, జంగయ్య, భరత్, రవి, శివశంకర్ పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం: ఏఈ శ్రీనివాస్:

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 18): నేడు ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా స్వల్ప వ్యవధిలో విద్యుత్ అంతరాయం జరగనున్నదని ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీనివాస్ గురువారం నాడు ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ ప్రాంతంలో ఎంబీఆర్ నగర్ ఫీడర్, ఇబ్రహీంపట్నం టౌన్ ఫీడర్, గురునానక్ ఫీడర్, చర్ల పటేల్ గూడా ఫీడర్, నాగన్ పల్లి ఫీడర్, శేరిగూడ ఫీడర్ ప్రాంతాలలో విద్యుత్ మరమత్ పనులు చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనుంది అని అన్నారు. మరమ్మత్ పనుల కారణంగా ఈ ప్రాంతాలలో ఉదయం 10 గంటలనుండి 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగి ఉందని అన్నారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



### నేడు తక్కల్లపల్లిలో విద్యుత్ సరఫరా అంతరాయం : ఏఈ సందీప్ కుమార్

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 18): నేడు మండల పరిధిలో తక్కల్లపల్లిలో 11 కెవి పి డార్ విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ తీగల కు తొలగించ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు . ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు యాచారం ఏఈ సందీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.



# యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి18): యువతి అదృష్టమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది.పోలీసుల వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లాకి చెందిన మీరా బీ కుటుంబంతో కలిసి జీవనోపాధి కోసం ఐదు సంవత్సరాల క్రితం తుక్కుగూడకు వచ్చి కొత్త బస్టాండ్ దగ్గర పండ్ల వ్యాపారం చేసుకుంటున్నారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె చిన్న కుమార్తె హసీనా వయస్సు 21 సంవత్సరాలు. తుక్కుగూడలో పండ్ల వ్యాపారం చేసేది. పది రోజుల క్రితం మీరాబీ తన కుమార్తె హసీనాకు పెళ్లి చేయడానికి వరుడి కోసం వెతికారు.కానీ ఆమె కుమార్తె తనకు ఇష్టం లేదని చెప్పడంతో వారు ఈ విషయాన్ని వాయిదా వేశారు. 17వ తారీకు సుమారు 11:30 గంటలకు మీరా బీ ఆమె కుమార్తె ఇంట్లో ఒక గదిలో పడుకున్నారు. ఉదయం 5:30 గంటలకు ఆమె నిద్ర లేచి తన కుమార్తె హసీనా ఇంట్లో కనిపించకపోవడాన్ని గమనించి, ఆమె కుమార్తె మొబైల్ ఫోన్ కు కాల్ చేసింది. ఆమె తుక్కుగూడ వద్ద ఫ్రూట్ బండి దగ్గర ఉందని తెలిపింది. వెంటనే ఇంటికి రమ్మని మీరాభి చెప్పడంతో ఆమె సరే అని చెప్పింది. కానీ ఆమె కుమార్తె 10 గంటల వరకు ఇంటికి రాలేదు. తర్వాత కుటుంబ సభ్యులు పండ్ల బండి వద్దకు వెళ్లి తన కుమార్తె గురించి వెతికారు. కానీ ఆమె అక్కడ కనిపించలేదు ఆమెకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని చూపించింది. అదే భావనలో తమతోపాటు నివాసం ఉంటున్న బాబు సాహెబ్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా మణికొండలో సంక్రాంతి సంబురాలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 18)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని స్థానికులందరు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని బిఆర్ఎస్ సినియర్ నాయకులు శ్రీకాంత్, యువ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, సచిన్, శివ, తిరుపతి, ప్రశాంత్, అనిల్, ఆదర్శ్ గాలి పటాలు ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే నారాయణరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 18 ) కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతును కలుసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పసువుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు .సంఘ సేవకులు ఎగిరిశెట్టి సత్యం.నారాయణరెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.